తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
7 అక్టోబర్ 2025




# అధికారులు భవనాన్ని సీజ్ చేసినా ఆపేది లేదు








- రూల్స్ సామాన్యుడికే... నాకు కాదంటున్న వైనం
- జిహెచ్ఎంసి కిందిస్థాయి సిబ్బంది మచ్చికతో రెచ్చిపోతున్న వివాదాస్పద బిల్డర్
- భవనాన్ని నేలమట్టం చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం లేదు... స్పష్టం చేస్తున్న స్థానికులు

## గంగారం విలేజ్‌లో అసలే అనుమతులు లేని భవనం.. ఆపై బిల్డర్ ఓవరాక్షన్

**అదో అక్రమమని తెలుసు... పట్టుమని 10 ఫీట్ల రోడ్డు కూడా లేని ఇరుకైన సందు... వివాదాస్పద స్థలంగా ఓవైపు కోర్టు కేసు... అసలైన హక్కుదారులమంటూ మరోవైపు ప్రత్యర్థుల న్యాయపోరాటం... అనుమతి కోసం జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించలేని దుస్థితి... ఆ మాటకొస్తే అక్కడ ఓ భారీ భవన నిర్మాణానికి కనీస ప్రమాణాలు సైతం లేని వైనం...! కానీ ఆ బిల్డర్ రూటే సపరేటు... ఆయన పట్టిన కుందేలుకు మూడే కాళ్లు...!! స్థలం యజమానుల ఆక్రందన... న్యాయవ్యవస్థ తాఖీదులు... నియమ నిబంధనలు ఇవేవీ సదరు వ్యక్తికి సంబంధంలేని చందంగా తాను కన్నేసిన జాగాలో అనుకున్న భవనం కట్టి తీరాల్సిందేనని పంతం పట్టి మరి దిక్కూమొక్కూ లేని చోట ఏకంగా 800 గజాల స్థలంలో 36 భాగాలుగా ఓ భారీ భవనాన్ని జబర్దస్త్ గా కడుతున్నాడు అంటే ఆ వ్యక్తి ఆలోచనల పరాకాష్టకు పక్కా నిదర్శనంగా ఊహించవచ్చు.**
**అధికారులు ఆపినా... ఏకంగా సీజ్ చేసిన తగ్గేదే లే...**




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (జనంసాక్షి) :**
గుట్టు చప్పుడు కాకుండా వివాదాస్పద స్థలంగా కోర్టులోనానుతున్న చందానగర్ సర్కిల్ పరిధి హాఫీస్ పెట్ డివిజన్ పరిధి గంగారం గ్రామంలోని ఏకంగా 800 గజాల భారీ జాగా పై కన్నేసిన ఓ వివాదాస్పద బిల్డర్ జంకూ బెంకూ లేకుండా 36 ఫ్లాట్లుగా స్టిల్ ప్లస్ ఫైవ్ అంతస్తులను నిర్మాణాలు చేపడుతుండడం హాఫీజ్పేట్ డివిజన్ చరిత్రలో ఓ చారిత్రక అంశంగా అభివర్ణించవచ్చని గంగారం వాసులు గొనుక్కుంటున్నారు. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవరు చూడట్లేదని పగటి కలలు కన్నట్లు ఆది నుండి వివాదాస్పద బిల్డర్ గా ముద్రపడ్డ ఆ బిల్డర్ ఒకటి కాదు రెండు కాదు 8 వందల గజాలనే మింగేసి భవనాన్ని నిర్మించి 36 కుటుంబాలతో చెలగాటమాడేందుకు నిర్ణయించుకొని ఒక విధంగా బరితెగించి న్యాయవ్యవస్థను అభాసుపాలు చేసేలా అక్రమ నిర్మాణాన్ని కడుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో స్థానికుల విశ్వసనీయ సమాచారం మేరకు చందానగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఘటనా స్థలానికి విచ్చేసి అక్రమ భవన నిర్మాణ తీరు చూసి అవాక్కవడంతోపాటు అంతలోనే తేరుకొని సెప్టెంబర్ 26వ తేదీన సదరు భవనాన్ని సీజ్ చేశారు. కోర్టులో కొనసాగుతున్న కేసును సైతం బేఖాతరు చేస్తూ ఎవరి అనుమతితో ఎంత భారీ అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నావు, చట్టం అంటే లెక్క లేదా అని గట్టి హెచ్చరికలు జారీ చేసిన అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ భవన నిర్మాణాన్ని కొనసాగించవద్దని స్పష్టం చేసిన రెండు మూడు రోజులు సైలెంట్ గా ఉన్న బిల్డర్ మళ్లీ రెచ్చిపోయాడు.

### క్రింది స్థాయి సిబ్బంది అండదండలు...!?

వివాదాస్పద బిల్డర్ గా ముద్రపడిన గంగారం విలేజ్ అక్రమ నిర్మాణ భవనదారుడు మొదటి నుండి జిహెచ్ఎంసి అధికారుల ఆదేశాలంటే లెక్కలేని చందంగా వ్యవహరిస్తుంటాడని, ఎక్కడ భవన నిర్మాణం చేపట్టినా అందులో ఎంతోకొంత తిరకాసు వ్యవహారం ఉంటుందని పలువురు బిల్డర్లు ఆరోపిస్తున్నారు. ఆ బిల్డర్ వ్యవహార శైలి ఎప్పుడూ వివాదాస్పదమేనని, నియమ నిబంధనలను తుంగలో తొక్కడం, అధికారుల ఆదేశాలను బేఖాతరు చేయడం, క్రింది స్థాయి సిబ్బందిని మచ్చిక చేసుకుని రెచ్చిపోతుండడం ఆయనకు సర్వసాధారణమని పలువురు ఆరోపిస్తున్నారు. గంగారం విలేజ్ అక్రమ నిర్మాణం విషయంలో సైతం కొందరు కిందిస్థాయి సిబ్బంది అతనితో చేతులు కలిపి ఎప్పటికప్పుడు ఉప్పందిస్తూ అక్రమ నిర్మాణం జోరు వెనక తమ వంతు కృషిని కొనసాగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ ఒకటవ తేదీ నుండి సదరు అక్రమ నిర్మాణంలో అంతర్గత పనులు నిరాటంకంగా సాగుతున్నాయని..., పొరపాటున అటువైపు ఎవరైనా మున్సిపల్ అధికారులు వస్తున్నారంటే తక్షణమే అక్కడ పనులు నిలిచిపోతున్నాయని, ఇంత పకడ్బందీ సమాచారం కేవలం సిబ్బంది అండదండలు ఉంటేనే సాధ్యపడుతుందని తెలిసినవారు వివరిస్తున్నారు. అయితే అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్న బిల్డర్ పీచ మనచాలంటే దాన్ని పూర్తిగా నేలమట్టం చేయడం తప్ప మరో మార్గం లేదని గంగారం విలేజ్ వాసులు గొంతెత్తి స్పష్టం చేస్తున్నారు.




## ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ పనులు పూర్తి చెయ్యాలి



**ఉప్పల్ అక్టోబర్ 06 (జనంసాక్షి):** ఉప్పల్-నారాపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు సత్వరమే పూర్తిచేయాలని కోరుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద సోమవారం నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఉప్పల్ స్టేడియంలో ప్రముఖుల క్రికెట్ లీగ్



**ఉప్పల్ అక్టోబర్ 06 ( జనంసాక్షి):** ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 8, 9 తేదీలలో ఎలైట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ జరగ నుంది. ఈ మేరకు కార్యనిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లుగా తెలిపారు. గ్రాస్ కటింగ్, రోలింగ్ చర్యలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనేక మంది అధికారులు, ప్రముఖులు ఈ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో పాల్గొనే అవకాశం ఉంది.

## ఉప్పల్ మురికిగా నల్లా నీటి సరఫరా



**ఉప్పల్ అక్టోబర్ 06 (జనంసాక్షి):** ఉప్పల్ పరిధిలోని గణేశ్ నగర్ కాలనీ, సెవెన్హిల్స్ కాలనీ ప్రాంతాలలో నల్ల నీరు మురికిగా వస్తున్నట్లుగా అక్కడి వినియోగదారులు తెలిపారు. కనీసం నీరు వినియోగానికి పనికిరాకుండా ఉందని, దీంతో తమ ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలిపారు. వాటర్ ట్యాం కర్లలో సైతం ఇదే నీరు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని కోరారు.

## వడ్డెర ఓబన్న 179వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

- జవహర్‌నగర్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం



**జవహర్‌నగర్, అక్టోబర్ 6 (జనంసాక్షి):** మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ గౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న 179వ వర్ధంతి సందర్భంగా జవహర్‌నగర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు వరికుప్పల మల్లేష్ ఓబన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరికుప్పల మల్లేష్ మాట్లాడుతూ వడ్డెర ఓబన్న ఆయన చూపిన దారిలో యువత ముందుకు సాగి, వడ్డెర సమాజ అభివృద్ధికి కృషి చేయాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువ కులు, స్థానికులు పాల్గొన్నారు.

## జనసేన కొత్త ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికి ప్రేమకుమార్ శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, అక్టోబర్ 6 (జనంసాక్షి):** జనసేన పార్టీకి నూతన ప్రధాన కార్య దర్శిగా నియమితులైన రామ్ తాళ్లూరి ని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ సోమవారం ఆయన నివాసంలో కలసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ తాళ్లూరి గారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలపరిచే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మండలి దయాకర్, కాకుమాను లక్ష్మణరావు, కొల్లా శంకర్, గడ్డం నాగరాజు కిషోర్, వేముల మహేష్, కలిగినీడు ప్రసాద్, పోలిబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారం మండలంలో మైనార్టీలకు కాంగ్రెస్ బిఆర్ఎస్ బీఫాంలు దక్కేనా

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో ఉన్న మైనారిటీలు ఓటు బ్యాంకుకే పరిమితమా




**బంట్వారం అక్టోబర్ 6, (జనంసాక్షి):** బంట్వారం మండల చరిత్రలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క మైనారిటీ అభ్యర్థి అధికార ప్రతిపక్ష పార్టీల బిఫాంలు అందుకొని బరిలో నిలిచిన దాకలాలు లేకపోవడం మండలంలో ఆశ్చర్యానికి గురిచేస్తుంది, పార్టీలు ఏవైనా మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొని, కోఆప్షన్ మెంబర్ పదవికి పరిమితం చేశారు, మండలంలో తొర్మామిడి, బొపునారం, బంటారం, రొంపల్లి, మంగ్రాస్ పల్లి లో లో మైనార్టీల సంఖ్య మెజార్టీ స్థాయిలో ఉంటుంది ఇప్పటివరకు ఆయా గ్రామాల నుండి అవకాశాల రిత్యా ఇండిపెండెంట్ గా ఒకరిద్దరూ సర్పంచులుగా పనిచేశారు, కాంగ్రెస్, తెలుగు దేశం, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు గెలుపొంది పదవులలో కొనసాగారు ఇప్పటివరకు ఈ ఏ ఒక్క పార్టీ కూడా మైనార్టీలకు బీఫామ్ ఇచ్చిన ఘటన మండల చరిత్రలో లేదు, ప్రస్తుత ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అరుదుగట్టిన కంచుకోటలా ఉన్న మైనారిటీ ఓటు బ్యాంకు అధికార పార్టీ అవకాశం కల్పిస్తుందో లేదో, మరో పక్క ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఐనా మైనారిటీ వర్గానికి అవకాశం ఇస్తుందో లేదో..... భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర కమిటీల స్పష్టమైన నిర్ణయంతో హిందూ ఐక్యత పేరుతో ఎన్నికల బరిలో నిలవనుంది, ఈ సమయంలో మైనార్టీ వర్గాలకు బీఫామ్ లు ఇచ్చి బంట్వారం మండలంలో మైనార్టీలకు ఏ పార్టీ న్యాయం చేస్తుంది ఎప్పటిమాదిరిగానే అన్యాయమే చేస్తుందో చూడాలి, మైనారిటీ వర్గాలు ఇన్ని రోజులకైనా రాజకీయాల్లో ఉనికి దిశగా ఆలోచనలు చేస్తారో లేక కో ఆప్షన్ తో సరిపెట్టుకుంటారో వేచి చూద్దాం.

## కొడంగల్ సంస్థలు లగచర్లకు తరలింపు : ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్



**కొడంగల్ అక్టోబర్ 06 (జనంసాక్షి):** కొడంగల్ మండలం అప్పాయిపల్లి , పాత కోడంగల్ గ్రామలలో పేద దళిత,బహుజనుల భూమిని మెడికల్, వెటర్నరీ కళాశాలలు మరియు సమీకృత గురుకుల పాఠశాలల అభివృద్ధి పేరుతో సాగులో ఉన్న భూమి తీసుకుని అంగు,ఆర్భాటాలతో రాజకీయ నాయకులు మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా భూమి పూజ చేసి పని ప్రారంభించిన తర్వాత వీటిని వేరే ప్రాంతాలకు (లగచర్ల, హాకింపేట్) గ్రామాలకు తరలిస్తున్నారని జోరుగా చర్చ మరియు వివిధ పత్రికల్లో వస్తున్న వార్తలకు స్పందిస్తూ అప్పాయిపల్లి 19 సర్వే నెంబర్ రైతులు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాకు ఇస్తామన్నా నష్టపరిహారం, ఉద్యోగాలు ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వకుండానే వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని వస్తున్న వార్తలు ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందని దీనిపైన ప్రభుత్వం కానీ అధికారులు కానీ స్పష్టమైన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం!అదే జరిగితే మా భూమిని మాకే ఇవ్వాలి లేదంటే పెద్ద ఎత్తున మరో ఉద్యమాన్ని చేయడానికి సిద్ధమవుతున్నామని హెచ్చరిస్తున్నాం! నియోజకవర్గ కేంద్రంలో పెట్టాల్సిన కోస్గి బస్ డిపో,పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే కేటాయించారు మళ్లీ మెడికల్, వెటర్నరీ కళాశాల,సమీకృత గురుకుల పాఠశాలలు వేరే వేరే కారణాలతో లగచర్ల,హాకింపేట్ కు తరలిస్తామంటే ఊరుకునేది లేదని కొడంగల్లో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## అరుదైన తాళ పత్ర గ్రంధాన్ని డిగ్రీ కాలేజీకి విరాళంగా అందజేసిన పిన్నోజు మల్లాచారి

**హయత్ నగర్, అక్టోబర్ 06 (జనంసాక్షి):** హయత్‌నగర్ లోని శుభోదయ కాలనీని వాసి పిన్నోజు మల్లాచారి 120 సంవత్సరాల తాళపత్ర గ్రంథాన్ని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్రశాఖ, గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ తాళపత్ర గ్రంథంలో ప్రధానంగా శివుడు, నారాయణుడు (విష్ణువు) పట్ల భక్తి ఆచారాలు వివరించబడ్డాయి. అలాగే మహేశ్వరం గ్రామం, దేవునికి పండ్లు, పూలు సమర్పించే విధానం, శ్రీశైలం మల్లన్న గుడి సంప్రదాయా లపై కూడా కొన్ని సూచనలు ఉన్నాయి. చరిత్ర విభాగం ఈ అరుదైన గ్రంథాన్ని లోతుగా పరిశోధించి, దాని పూర్తి విషయాలను, సాంస్కృతిక ప్రాముఖ్యతను వెలికితీస్తుంది. ఈ సందర్భంగా మల్లాచారి మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని సుమారు 20 సంవత్సరాల క్రితం తన మామగారైన బ్రహ్మాచారి నుండి పొందినట్టు వారు తెలిపారు. ఆయన మామ కూడా ఈ గ్రంథాన్ని తన తండ్రి నుండి సంపాదించారని వారు చెప్పారు. మల్లాచారి స్వస్థలం నల్గొండ జిల్లాలోని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం, స్వయంగా బంగారు పని, జ్యోతిష్కుడు ఇతను. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు ఈ గ్రంథాన్ని స్వీకరించి, చరిత్ర విభాగం దీనిపై మరింత అధ్యయనం చేసి, జాగ్రత్తగా సంరక్షించాలని వారు ఆదేశించారు. ఈ విలువైన తాళపత్ర గ్రంథాన్ని విరాళం గా ఇచ్చినందుకు మల్లాచారిని శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమం లో లైబ్రేరియన్ డాక్టర్ దుర్గా ప్రసాద్, చరిత్ర శాఖ డాక్టర్ గంగాధర్, డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ అనిత, మహబూబ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణం

- నిర్మాణం పూర్తి దశకు చేరుకున్నా పట్టించుకోని అధికారులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** అధికారుల పాలనలో అక్రమార్కులు రాజ్యమేలు తున్నారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని తుర్కపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు అక్రమ నిర్మాణం చేపట్టారు. తుర్కపల్లి నుండి గజ్వేల్ వెళ్లే రాజీవ్ రహదారికి ఆనుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణానికి ఏలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణం పూర్తి స్థాయిలోకి వచ్చినా ఇప్పటి వరకు అధి కారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. హోటల్ ఏర్పాటు కోసం నిర్మాణం టేపట్టడం జరుగుతుందని అక్కడే ఉన్న పనివార్లు తెలిపారు. అలియాబాద్ కమిషనర్ వివరణ : తుర్కపల్లిలో జరుగు తున్న అక్రమ నిర్మాణంపై కమిషనర్ చంద్ర శేఖర్ ను వివరణ కోరగా అలియా బాద్ మున్సిపల్ పరిధిలోని తుర్కపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మా ణానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌కు చెప్పడం జరిగిందని తెలిపారు. మతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న నిర్వాస్పం దించకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం..ప్రజల ప్రాణాలకు ముప్పు

**మోమిన్ పేట అక్టోబర్ 06 (జనంసాక్షి):** మోమిన్ పేట మండలం పరిధి లోని పల్లెపల్లె రోడ్లు ప్రమాదాలకు కేంద్రబిందువులుగా మారాయి. వర్షాలు పడినప్పుడల్లా రోడ్లు గుంతలతో నిండిపోతూ, చిన్న వాహనాల నుండి బస్సుల దాకా ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. కొన్నిచోట్ల రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి, పక్కనున్న పొలాల్లోకి వాహనాలు జారిపడుతున్న ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్లు కాదేమో, ఇది మృతి బాటలా మారిందిఅని మండిపడుతున్నారు. రోడ్లు అండ్ భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం ఫోటోలకు మాత్రమే పనులు చూపిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు ప్రతిరోజు స్కూల్‌కి వెళ్ళేటప్పుడు ప్రమాద భయంతో బయల్దేరుతున్నారు. రైతులు పంటను మార్కెట్‌కు తీసుకెళ్లే పరిస్థితి లేక మోసపోతున్నారు. ఆంబులెన్స్‌లు కూడా ఈ రోడ్లలో ఇరుక్కుపోయి ప్రాణాలు రక్షించలేకపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా, వాహనాలు దెబ్బతింటున్నా ప్రభుత్వం మాత్రం మూగవేషం వేస్తోంది. అభివృద్ధి పేరిట కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయంటూ చెప్పుకుంటున్నా, నేలపై మాత్రం ఒక్క ఇంచు కూడా మెరుగుదల కనపడడం లేదు. ప్రజల ప్రాణాల కంటే కాగితాలపై రోడ్లు వేసే



పాలన ఇది ఎక్కడికి దారి తీస్తుంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై స్పందించి రోడ్లను మరమ్మతు చేయకపోతే, పెద్ద స్థాయి ప్రజా ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలు రోడ్లలో కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యంలో కరుగుతున్నాయి.”

## సమస్యలపై డిప్యూటీ కమిషనర్ వంశీ క్రిష్ణని కలసిన

- కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 06 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీక్రిష్ణ ని వారి కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా వారు రాఘవేంద్ర కాలనీవాసులు ఫిర్యాదు మేరకు ప్రతి సోమవారం రోజున కాలనీ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వారాంతపు కూరగాయల మార్కెట్ పెట్టడం తో కాలనీ వాసులు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో కూడా వాహనాలకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, కావున రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ పెట్టకుండా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. కార్పొరేటర్ హయత్ నగర్ డివిజనలన్‌లో ఉన్నటువంటి శానిటేషన్, విద్యుత్ దీపాలు, వివిధ సమస్యలను డిప్యూటీ కమిషనర్‌కి తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కైలాష్ నాథ్ (చిన్నా), కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రవీంద్రారెడ్డి, లింగారెడ్డి సూర్య నారాయణ, నరహ రి, హరినాథ్ బాబు, మాల రెడ్డి, గోపాల్ రెడ్డి, జనదన్ రెడ్డి, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- కోటి రూపాయల నిధులతో పెర్కంపల్లి గ్రామ అభివృద్ధి చేస్తాం
- గ్రామంలో శుభకార్యము, ఆశుభకార్యానికి ఆర్థిక సహాయం అందిస్తా
- కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు హరీష్ గౌడ్

**తాండూరు అక్టోబర్ 6 (జనంసాక్షి):** ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించండి పేర్కంపల్లి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ గౌడ్ పేర్కొన్నారు. పెర్కంపల్లి గ్రామ ప్రజలకు ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పేర్కంపల్లి గ్రామం నుండి బరిలో ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేర్కంపల్లి గ్రామ ప్రజల సహకారం తనపై ఉండాలని కోరారు. పేర్కంపల్లి గ్రామ సర్పంచిగా గెలిచిన వెంటనే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ద్వారా గ్రామ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు తీసుకువస్తానని వెల్లడించారు. గెలుపొందిన తర్వాత గ్రామ అభివృద్ధి అన్ని విధుల ముందుకు తీసుకెళ్తానని తెలిపారు .ఇందులో భాగంగా ముందుగా చేయబోయే పనులు 20 లక్షలతో రెండు ఫార్మేషన్ రోడ్డు హనుమాన్ టెంపుల్ బ్యాక్ సైడ్ జుంటుపల్లి కనెక్ట్ వరకు, రూ.20 లక్షలతో స్కూల్ బిల్డింగ్ పనులు, రూ.10 ఎస్సీ కమ్యూనిటీ హాల్,రూ.15 లక్షలతో మజీద్ కాంపౌండ్ వాల్ అండ్ సిసి బెడ్, రూ10 లక్షలతో బిసి కమిటీ హాల్ ఇంకా ఏమన్నా సీసీ



రోడ్స్ అండ్ డ్రైనేజెస్ వివిధ పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన వెంటనే చేయబోయే పనులు పేర్కంపల్లి గ్రామంలో ఏ ఇంట్లో అయినా సరే ఆడబిడ్డ పుట్టిన వెంటనే 5000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయిస్తా,ఏ ఇంట్లో అయినా సరే ఆడబిడ్డ పెళ్లి ఉందంటే ఒక మేనమామ లాగా వాళ్లకి పుస్తే మెట్టెలు అందజేస్తానన్నారు.గ్రామంలో ఎవరు మరణించిన ఆర్థిక సాయంగా రూ. 5000 రూపాయలు తన వంతుగా సహాయం అందజేస్తానని పేర్కొన్నారు. దయచేసి ప్రతి ఒక్కరు తనకు సహకరించి రానున్న సర్పంచ్ ఎన్నికల్లో విజయ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## గాజులరామారం ప్రభుత్వ పాఠశాలలో కార్నివలి ఫౌండేషన్ నిర్మిత తరగతి గదుల ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారంలోని మండల ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులను, మరుగు దొడ్లను ప్రారంభించారు. ఇటలీ స్వచ్ఛంద సంస్థ కు చెందిన కార్నివలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరు రూములు , మరుగుదొడ్లను ఆ సంస్థ ఫౌండర్ (జాకి )కార్నివలి,ఎంఈఓ జమున కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచడానికి తమ వంతు సహాయంగా తరగతి గదుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తరగతులు నిర్మించిన సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు మల్లేష్, స్రవంతి స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ నిర్వా హకులు చంద్రశేఖర్, శివారెడ్డి, బిందు తదితరులు పాల్గొన్నారు.

## 163వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన బొలెరో వాహనం
- పలువురికి తీవ్ర గాయాలు

**బొంరాస్ పేట,అక్టోబర్ 6 (జనంసాక్షి):** ఆగి ఉన్న లారీని బొలెరో వాహనము వెనక నుండి వచ్చి బలంగా ఢీ కొట్టిన సంఘటన ఆదివారం రాత్రి వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులోని హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పక్కన ఆగి ఉన్న టీఎస్ 34 టిబి 4041 గల నాపరాయి లోడుతో తాండూరు పరిధిలోని కరణ్ కోట నుండి వస్తు నాగిరెడ్డిపల్లి శివారులో టైర్ పగిలిపోవడంతో డ్రైవర్ రోడ్డు పక్కన అజాగ్రత్తగా నిలబెట్టడంతో వెనక నుండి వస్తున్న ఏపీ 07 టిఈ 6854 నంబరు గల బులెరో వాహనం బలంగా లారీని ఢీకొనడంతో బొలెరో వాహనంలో ఉన్న డ్రైవర్ క్యాబిన్లో చిక్కుకొని నరకయాతన అనుభవించాడు.బొలెరో వాహనంలో వెనకాల కూర్చున్న మరికొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు.



## వాటర్ వర్క్ ఎండిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్ అక్టోబర్ 06 (జనంసాక్షి):** జల మండలి కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకు లు గంధం నాగేశ్వర్ రావు తో కలిసి వాటర్ వర్క్ ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి రామంత పూర్ లో వాటర్ వర్క్ కి సంబంధించి 2 కోట్ల 50 లక్ష రూపాయల నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే .ఈ సందర్భగా గంధం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్‌కి 2 కోట్ల 50 లక్షల రూపా యల నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఇంటి నెంబర్ 3-14-36-7-1-1 వివేక్ నగర్ నుండి 3 - 13 - 94 6ఏ తూర్పు శ్రీనివా సపురం ప్రధాన రహదారి మరియు తూర్పు శ్రీనివాసపురం మధుర యొక్క 300 యం యం సబ్లైన్ల వరకు 450 యం యం అర్ సి సి మురుగు మెయిన్ వేయడం పని యొక్క వార్డు పేరు హబ్సిగూడ వార్డ్ కి రవీందర్ రెడ్డి నగర్ వివిధ ప్రదేశాలలో 200 యం యం మురుగు లైన్ 9 మంజూరు చేపిచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే.



## ఏకదశ దినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**దోమ అక్టోబర్ 06 (జనంసాక్షి):** మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి నవజ్ రెడ్డి అల్లుడు నరేందర్ రెడ్డి (41) ఏకదశ దినకర్మలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి నీవాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కే.రాజి రెడ్డి,మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,వైస్ ఎంపిపి మల్లేషం, నాయకులు శశిధర్ రెడ్డి, కొండా రెడ్డి,దొడ్ల అంజిలయ్య, గుణవర్ధన్, నాయకులు పాల్గొన్నారు.



## విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్లను ఆమోదించిందన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్

**ఖైరతాబాద్, అక్టోబర్ 06 (జనంసాక్షి) :** ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రి షన్స్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు ఈనెల 3న యూఎస్ డాలర్లు రూ.4 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ కన్వర్టి బుల్ బాండ్ల(ఎఫ్సీసీబీఎస్) జారీని పరిశీలించి ఆమోదించిందని ప్రమోటర్ గ్రూప్ సభ్యుడు బ్రహ్మ గుర్బానీకి, విశాల్ రతన్ గుర్బానీకి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఇది రూ.355 కోట్ల భారత కరెన్సికి సమా నం అన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఇష్యూను లిస్టింగ్, అండర్ రైటింగ్ చేయడానికి పెట్టుబడి నిర్వహణ సంస్థ అయిన లీడ్ అరేంజర్-అరిస్ కాపిటల్ లిమిటెడ్ తో కంపెనీ ఒప్పందం కుదుర్చు కుందని పేర్కొన్నారు. ఈ ఇష్యూ కంపెనీల చట్టం- 2013 సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(ఇష్యూ ఆఫ్ క్యాపిటల్ అండ్ డిస్క్లోజ ర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు-2018 ప్రకారం ఉంద న్నారు. ఎఫ్.సీ.సీ.బిలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్రినెక్స్ ఎక్స్ఛేంజి మా ఊరిటిస్ లో అక్టోబర్ 10 నుండి 15 వరకు అందుబా టులో ఉంటాయన్నారు. సెప్టెం బర్ 19న జరిగిన బోర్డు సమావేశంలో బోనస్ ఇష్యూ, స్టాక్ విభజనకు ఆమోదం లభించిందన్నా రు. బోనస్ ఇష్యూ కోసం కంపెనీకి రూ.21.55 కోట్ల బ్యాలెన్స్ అవసరం అన్నారు. ఈ మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల ప్రకారం సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా నుండి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేయబడతా యని అన్నారు.

## మాజీ మంత్రి కి, కార్తీక్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 6 (జనంసాక్షి):** దసరా పండుగను పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ని, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, కోశాధికారి శాంతి కుమార్, శాంతి నాయక్, సుధాకర్ గౌడ్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి మొదటి నెల వేతనం అందజేత

**యాచారం, అక్టోబర్ 6 (జనంసాక్షి):** ఆరుట్ల గ్రామానికి చెందిన తాడూరి భార్గవి వెంకట్ రెడ్డి (గౌతమి విద్యాలయం, నందివనపర్తి) ల కుమార్తె తేజస్వి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించడంతో నంది వనపర్తి జ్ఞాన సరస్వతి దేవాలయంలో తేజస్విని కుటుంబ సభ్యులతో మొక్కులు చెల్లించుకుని ఆలయ అభివృద్ధి కోసం తన మొదటి నెల వేతనం రూ. 1,01,116లు ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. యూఎస్ఏ లో ఎమ్మెస్ పూర్తయ్యాక ఉద్యోగం రావాలని అమ్మవారిని కోరుకున్నానని అమ్మవారి అనుగ్రహంతో ఉద్యోగం సిద్ధించిందని తేజస్విని చెప్పారు. కృషి పట్టుదలకు అమ్మవారి అనుగ్ర హం తోడైందని అమ్మవారి అనుగ్రహంతో ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. అమ్మవారికి మొక్కుకున్న విధంగా మొదటి నెల వేతనాన్ని తల్లిదండ్రులతో కలిసి హృదయపూర్వకంగా సమర్పిస్తున్నట్లు చెప్పారు. తేజస్విని తన జీవితంలో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆలయ కమిటీ సభ్యులు కుటుంబీకులు ఆశీర్వదించారు.



# కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

- ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు శివబాబు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణలో పని చేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం 26 వేలు ఇవ్వాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు శివ బాబు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కార్మికుల తో కలిసి నిరసన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో కేబుల్ నెట్వర్క్ హిందుస్థాన్ పెట్రోల్ కార్పొరేషన్ ఇండియన్ పెట్రోల్ కార్పొరేషన్ గ్యాస్ హెచ్.పీ గ్యాస్ భారత్ గ్యాస్ వంటి సంస్థలు సుమారు 5 లక్షల మంది వరకు పనిచేస్తున్నారు. స్టేట్ అండ్ సెంట్రల్ సర్వీసులు కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ కార్మికులు సుమారు 20 నుండి 25 లక్షల మంది పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని 36 వివిధ శాఖల్లో 40 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు, 90 వేల మంది టెర్సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరి సర్వీసు ఉత్తరువులను సంవత్సరానికి ఒకసారి బ్రేక్ చేసి మరల కొన సాగించేవాళ్ళు సర్వీస్ కొనసాగింపులను బ్రేక్ చేయరాదని జీవో నెంబర్ 60/61 అమలు చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సి వెంటనే ప్రకటించి కనీస వేతనా లను సవరించి అమలు చేయ్యా లని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయ్యాలని కోరారు.సింగరేణితో సహా అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలి. వారి కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించి అమలు చేయ్యాలన్నారు.స్కీం వర్కర్లను (అంగన్వాడి, మిడ్ డే మీల్, ఆశ కేజీబీవీ వర్కర్లను) ఉద్యోగులుగా గుర్తిస్తూ వారిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ 26వేలు గా నిర్ణయించి అమలు చేయ్యాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని పరిరక్షించాలి. పని స్థలాల్లో రక్షణ కల్పించాలన్నారు.సీలింగ్ విధానాన్ని ఎత్తివేయ్యా లని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి శివ బాబు యాదగిరి అనురాధ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీకాంత్ మండల కార్యదర్శి నాగ రాజు వివిధ గ్రామాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చెర్రీ వోక్స్ ఫామ్ హౌస్ పై ఎస్ఓటి పోలీసుల దాడులు

- ఇద్దరు గంజాయి తీసుకున్నట్టు నిర్ధారణ
- ఇన్స్టా యాప్‌లో ట్రాప్ హౌస్



**మొయినాబాద్ అక్టోబర్ 06 (జనంసాక్షి) :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామ శివారులోని చెర్రీ వోక్స్ ఫామ్ హౌస్ లో 62 మంది యువతీ యువకులు పార్టీ చేసుకుంటున్నారు.. పక్కా సమాచార ంతో ఆదివారం రాత్రి ఫామ్ హౌస్ పై ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో నగరానికి చెందిన వివిధ ప్రాంతాల 65 మంది యువతి యువకులు పట్టుబడ్డారు. ఇంస్టాగ్రామ్ సమాచారంతో 59 మంది యువతీ యువకులు జట్టుగా మారి ఈ పార్టీలో పాల్గొన్నారు. వీరిలో 22 మైనర్లు ఉన్నారు. ఇందులో 7గురి పై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీని నిర్వహించారని గుర్తించారు. వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధారిం చారు. 7గురు నిర్వాహకులు 6విదేశీ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకొని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పచెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అధిక డబ్బు ఈజీ మనీకి అలవాటు పడ్డ ఫామ్ హౌస్ ఓనర్ ఈ వ్యవహారం అంతా ఆన్లైన్ ప్లాట్ఫామ్ ద్వారా "ట్రాప్ హౌస్" 9ఎంఎం ఖాతా నిర్వహిస్తూ.. యువతను ఆకర్షించి ఈ పార్టీకి తెర తీశారు. ఇన్స్టా లో ఈవెంట్ పేరిట ఫేక్ ఐడిని క్రియేట్ చేసి ఎంట్రీ ఫీజు ఒక్కొక్కరికి 1600, జంటగా వస్తే రూ 2800 మద్యంతో పాటు గంజాయి డ్రగ్స్ అని యువతకు ఎరవేశాడు. పట్టుపడ్డ 65మంది యువతి యువకులు పోలీసుల అదుపులో ఉన్నారు. పోలీసులు మైనర్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పార్టీ నిర్వహించిన 7 గురిపై పోలీసులు కేసు నమోదు చేసి ఫార్మ్ హౌస్ నిర్వాహకులు గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మైనర్ యువతి యువకులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను తరలించొద్దు

- ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలి
- సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్



**కొడంగల్ అక్టోబర్ 06 (జనంసాక్షి):** మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను లగచర్ల, హక్కింపేట్ కు తరలిం చడం సరైనది కాదని ప్రభుత్వం వెంటనే తరలించడానికి వెనక్కి తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు, మంగళవారం కొడంగల్ లోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడంగల్ మండలంలోని అప్పాయి పల్లి రైతుల నుండి మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూ సేకరణ చేయడంతో పాటు దానికి అనుగుణంగా 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేశారు, దానికి తగ్గట్లుగానే ఆస్పత్రి నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు, పాత కోడంగల్ లోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నామని శంకుస్థాపన చేసి సంవత్సరం అవుతున్న నత్త నడకన పనులు ప్రారంభించి ఇప్పుడు ఎందుకు తరలిస్తున్నా రో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు, కొడంగల్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ మండలంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి చెందుతు ందని అనేక ఆశలతో ఎదురు చూస్తున్నార న్నారు, తీసుకొ చ్చిన మెడికల్ కళాశాలను, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను తరలించి ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను తొలగించకుండా ఇక్కడే ఉండేటట్లు చూడాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం, అధికా రులు స్పందించి తరలిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రజలకు తెలపాల న్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు.

## తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ని కలిసిన యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీ నాక్షి నటరాజన్ ని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ కలిసి మూడు చింతల పల్లి మండలంలోని అనేక సంవత్స రాలుగా పెండింగ్ లోవున్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి తో స హా అందరు మంత్రులను కలిసి ఎన్ని సార్లు విన్నవించుకున్న సమస్యలు అలాగే ఉన్నాయని, మా సమస్యలను ఒకసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లమని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సరియైన నిధులు కేటాయించేవిధముగా సంబం ధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మీనాక్షి నటరాజన్ ఖచ్చి తముగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ మున్సిపాలిటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.